నేడు యథావిధిగా

'ప్రజాసమస్యల పరిష్కార వేదిక'

ప్రజాశక్తి-రాయచోటి

ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో యథావిధిగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

'డెంటల్'కు పంటి పోటు!

- నెలల తరబడి అందని సిరామిక్స్, మెటల్స్
- 4 ఏళ్లుగా జెర్కోనియా క్యాప్స్‌కు నిరీక్షణ
- ప్రయివేటు ఆస్పత్రులకు రోగుల పరుగులు
- డిఎంఇ కార్యాలయ నిర్లక్ష్యమే కారణమా!?

జిల్లా రిమ్స్ దంత వైద్యశాల పంటి పోటుతో విలవిలాడుతోంది. దంతాల మూలాల్లో చీము ఏర్పడడం ద్వారా విపరీతమైన నొప్పితో విలవిలాడుతున్న రోగులకు ఉపశమనం లభించడం లేదు. రోగులకు తక్షణ ఉపశమనం నిమిత్తం డెంటల్ కళాశాల ప్రిన్సిపల్ ఎమర్జెన్సీ కేర్ యూనిట్ ఏర్పాటు చేసి సత్వర చికిత్సలు అందించడంలో చొరవ తీసుకుంది. రూట్ కెనాల్ చికిత్స పొందిన అనంతరం దెబ్బతిన్న పంటి భద్రతకు క్యాప్స్ అమర్చడం దగ్గర సమస్య వస్తోంది. నాలుగేళ్లుగా దంత రోగులు జిర్కోనియం క్యాప్స్ ఏర్పాటుకు నోచుకోవడం లేదు. మూడు నెలలుగా సిరామిక్స్, మెటల్స్ కొరత ఏర్పడింది. ఫలితంగా రోగులు ప్రయివేటు ఆస్పత్రులను ఆశ్రయించాల్సిన దుస్థితి దాపురించింది. డిఎంఇ కార్యాలయం టెండర్లు పిలిచి కాంట్రాక్టు ఏజెన్సీని ఎంపిక చేసి జిర్కోనియం, సిరామిక్స్, మెటల్స్‌ను సరఫరా చేయడంలో నెలకొన్న నిర్లక్ష్యమే కారణమని తెలిసింది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

డెంటల్ కళాశాల రోజుకు 350 మందికి ఓపి సేవలు అందిస్తోంది. పంటిపుచ్చులు, దంత మూలాలు సమస్యలకు చేయాల్సిన రూట్‌కెనాల్ చికిత్సకు ప్రాధాన్యత పెరిగింది. రాష్ట్రంలో విజయవాడ, కడప జిల్లా కేంద్రాల్లో డెంటల్ ఆస్పత్రులు ఉన్న సంగతి తెలిసిందే. దంత సమస్యలు పెరిగిన నేపథ్యంలో దంత వైద్య కళాశాలకు జిల్లా సరిహద్దు ప్రాంతాలైన నంద్యాల, ఆళ్లగడ్డ, కదిరి, తాడిపత్రి, ధర్మవరం, నెల్లూరు సరిహద్దు ప్రాంతాలైన ఉదయగిరి, అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి, తంబళ్లపల్లి, చిత్తూరు జిల్లాల సరిహద్దుల నుంచి సైతం రోగులు వస్తున్నారు. తీవ్రమైన పంటిపోటుతో విలవిలాడుతున్న రోగులు ఎక్కువగా వస్తున్నారు. రూట్ కెనాల్ చికిత్స, ఎత్తుడు పళ్లు సరిచేయడం, పళ్ల సెట్ల ఏర్పాటు వంటి సమస్యలతో ప్రొస్తొడాంటిక్స్ విభాగానికి రోజుకు 16 నుంచి 70 మంది రోగులు వస్తున్నారు. రోగుల దంతాలకు మూడు దశల రూట్‌కెనాల్ చికిత్స అనంతరం ప్రొస్తొడాంటిక్స్ వైద్యులు క్యాప్స్ ఏర్పాటు చేయాల్సి ఉంది. సిరామిక్స్, మెటల్స్ జిర్కోనియం వంటి మెటీరియల్స్ తయారు చేసి దెబ్బతిన్న పటికి క్యాప్సలు అమర్చాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. రిమ్స్ దంత వైద్యకళాశాల ప్రొస్తొడాంటిక్స్ విభాగం ప్రతి వారమూ ఇండెంట్స్ పెట్టడం పరిపాటిగా మారింది. ఏళ్ల తరబడి జిర్కోనియం వంటి మెటీరియల్స్ రావడం రోగుల నుంచి నిరసనలు ఎదుర్కోవడం షరామామూలుగా మారింది. డిఎంఇ కార్యాలయం కాంట్రాక్టు ఏజెన్సీని ఎంపిక చేసి సకాలంలో మెటీరియల్ పంపించకపోవడంతో విమర్శలకు ఆస్కారం ఏర్పడుతున్నట్లు తెలిసింది. నాలుగేళ్లగా జిర్కోనియం రకం మెటీరియల్ అందని పరిస్థితి ఏర్పడింది. మూడు నెలలుగా సిరామిక్స్ షేడ్స్, ఇతర మెటీరియల్ అందకపోవడంతో ప్రొస్తొడాంటిక్ విభాగం ఏమిచేయాలో తెలియక తలలు పట్టుకుంటోంది.

ప్రయివేటుకు రోగుల పరుగులు

రిమ్స్ దంత వైద్యకళాశాలలో పంటి క్యాప్స్ లభించడం లేదు. రూట్‌కెనాల్ చికిత్స సహా క్యాప్స్ నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రయివేటు ఆస్పత్రులకు పరుగులు తీస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. జిల్లా డెంటల్ ఆస్పత్రిలో పూర్తి స్థాయిలో చికిత్స అందని నేపథ్యంలో ఓపి పెరుగుదలపై గణనీయమైన ప్రభావం చూపుతున్నట్లు తెలుస్తోంది. జిల్లా దంత వైద్య కళాశాల ప్రొస్తొడాంటిక్ విభాగానికి రోజుకు పదుల సంఖ్యలో రోగులు వైద్య చికిత్స నిమిత్తం వస్తున్నారు. జిర్కోనియం, సిరామిక్, మెటల్స్ వంటి సదుపా యాలు లేకపోవడంతో ప్రయివేటు వైద్యశాలల బాటపడుతున్నారు. పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పిస్తే 150 నుంచి 200 వరకు ఓపి చేరుకునే అవకాశాలు ఉన్నాయనే వాదన వినిపిస్తోంది.

రోగుల నిలువు దోపిడీ

రిమ్స్ డెంటల్ ఆస్పత్రిలో చికిత్స లభించని రోగులను ప్రయివేటు ఆస్పత్రులు బారిన పడి నిలువుదోపిడీకి గురవుతున్నారు. రిమ్స్ డెంటల్‌లో సైతం పంటి నమూనా తయారు చేయడానికి ప్రయివేటు ల్యాబ్‌కు పంపించడం పేరుతో రూ.600 వసూలు చేస్తున్నారు. ప్రయివేటు ఆస్పత్రుల్లో సిరామిక్ క్యాప్ అమర్చడానికి రూ.3 వేలు నుంచి రూ.4 వేలు వరకు తీసుకుంటున్నారు. జిర్కోనియం క్యాప్ అమర్చడానికి రూ.10 వేలు వసూలు చేస్తున్నారు. మెటల్ క్రౌన్స్ ఏర్పాటు చేయడానికి రూ.2 వేలు, పళ్లసెట్ల ఏర్పాటుకు రూ.20 వేలు నుంచి రూ.30 వేలు, సాధారణ సెట్‌కు రూ.5 వేలు వరకు వసూలు చేస్తున్నారు. డిఎంఇ కార్యాలయం సత్వరమే స్పందించి మెటీరియల్ అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మెటల్ క్రౌన్స్ క్యాప్‌లు అమర్చుతున్నాం

సిరామిక్స్, జిర్కోనియం క్యాప్స్ అందుబాటులో లేని మాట వాస్తవమే. డెంటల్ వైద్యశాల రోగులకు మెటల్ క్రౌన్స్ పళ్ల క్యాప్‌లు ఏర్పాటు చేస్తున్నాం.

- జ్యోత్స్న, డెంటల్ కళాశాల ప్రిన్సిపల్, కడప.

భాషోపాధ్యాయులకు ప్రమోషన్లు చేపట్టాలి

ప్రజాశక్తి-రాయచోటి

రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ (భాషోపాధ్యాయులు) పోస్టులను భర్తీ చేయడానికి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు వెంటనే ఉద్యోగోన్నతలు అమలు చేయాలని నోబెల్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన రాయచోటి డివిజన్ నోబెల్ టీచర్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్‌లో బదిలీ పొంది ఇప్పటికీ రిలీవ్ కాకుండా ఉన్న ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని కోరారు. టెట్ పరీక్షపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఫిర్యాదు దాఖలు చేసినందుకు అభినందిస్తూ, కేంద్ర ప్రభుత్వంతో కూడా చర్చలు జరిపి ఉపాధ్యాయులకు అనుకూలమైన నిర్ణయం తీసుకురావాలని కోరారు. రాష్ట్ర గౌర వాధ్యక్షులు రెడ్డిరమేష్ మాట్లాడుతూ నోబెల్ టీచర్ అసోసియేషన్ నిర్మాణం పూర్తిగా మండల స్థాయిలోనే బలోపేతం అవుతుందని, అందువల్ల మండల కమిటీలు సభ్యత్వ నమోదును విస్తృతంగా చేపట్టాలని సూచించారు. అనంతరం డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. గెజిటెడ్ పదోన్నతులకు స్టేటస్కో లేనందున ప్రధానోపాధ్యాయులకు డైట్ సీనియర్ లెక్చరర్లుగా, స్కూల్ అసిస్టెంట్లకు లెక్చరర్లుగా పదోన్నతలకు ప్రభుత్వం చర్యలు చేపట్టేలా కృషి చేయాలన్నారు. తర్వాత వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సురేష్ కుమార్, ప్రధానోపాధ్యాయులు జయ న్న, వేణుగోపాలరావు, దుర్గేశ్వర్‌రాజు, రియాజ్, రామకృష్ణ,నాయక్,వెంకటేశ్వర్లు,తదితరలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసరాజు

వైసిపి కార్యాలయంపై దాడి అనైతికం

మాట్లాడుతున్న విజయభాస్కర్

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్

హిందుపూరం వైసిపి కార్యాలయంపై దాడి చేయడం అనైతికమని వైసిపి రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ విమర్శించారు. ఆదివారం పట్టణంలోని వైసిపి జిల్లా కార్యా లయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి కార్యాలయం పై దాడికి హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నైతిక బాధ్యత వహించాలన్నారు. కార్యాలయా లపై దాడులు చేయడం ద్వారా వైసిపి నాయకులు, కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీ యాలను కోవడం టిడిపి నేతల మూర్ఖత్వమని పేర్కొన్నారు. నాడు ఎన్‌టి.రామారావు విలువలతో కూడిన రాజకీయం చేశారన్నారు. నేడు చంద్ర బాబునాయుడు కుళ్లు, కుతంత్రాలు, తప్పుడు కేసులు, తప్పుడు విధానాలతో రాజకీయా లు చేస్తున్నారని విమర్శించారు. టిడిపి నేతలు చేస్తున్న అవినీతి, అక్రమాలను గురించి ప్రశ్నించే వారి ని భయపెడుతూ రాజకీయాలు చేయాలను కోవడం చాలా దారుణం అన్నారు. టిడిపి నేతలు, కార్యకర్తల ఉడత ఊపులకు వైసిపి శ్రేణులు ఏమాత్రం భయపడవన్నారు. రౌడీ రాజకీయాలను ప్రజలు హర్షించరు అనే విషయాన్ని చంద్రబాబు ఆయన పార్టీ నేతలు గుర్తించాలన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న టిడిపి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్షంలో కూర్చోవచ్చున్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అరాచక పాలన వల్ల మట్టి కొట్టుకుపోయే రోజులు దగ్గర పడుతున్నాయన్నారు. ప్రజలను మెప్పించే రకంగా పరిపాలన సాగాలి కానీ ప్రజలను, ప్రతిపక్షాలను భయపెట్టి రాజకీయం చేయాల నుకోవడం మూర్ఖత్వం అవుతుందన్నారు. ఈరోజు ప్రజలు నోటితో మీకు సమాధానం చెప్పలేకపోయి ఉండొచ్చు, భవిష్యత్తులో ఓటుతో మీకు తప్పక. సమాధానం చెబుతా రంటూ హెచ్చరించారు. కార్యక్రమంలో మేధావులు సంఘం అధ్యక్షులు రవీంద్రయాదవ్, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సంజీవయ్య, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి నవాజ్ (క్రిష్), కో-ఆప్షన్ నెంబర్ హజ్రత్, జుబేర్ పాల్గొన్నారు..

'కిడ్నీ' రాకెట్‌పై జిల్లా జడ్జిచే

సమగ్ర విచారణ జరిపించాలి

సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు డిమాండ్

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన గ్లోబల్ ఆస్పత్రి కేంద్రంగా నడిచిన కిడ్నీల రాకెట్ ముఠా పెద్దలను కాపాడే విధంగా ప్రభుత్వ వైఖరి ఉందని సిపిఎం అన్నమయ్య జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు ఆరోపించారు. ఆదివారం స్థానిక గ్లోబల్ ఆసుపత్రిని సిపిఎం నాయకులు హరిశర్మతో కలసి సందర్శించారు. అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ కిడ్నీ దొంగల చేతిలో కిడ్నీలు పోగొట్టుకున్నది ఎవరు..? ఎక్కడివారు..? ఆ కిడ్నీలతో లబ్ధి పొందింది ఎవరు.. ? ఎక్కడెక్కడ కిడ్నీ ముఠా సంబంధాలు ఉన్నాయి..? అన్న విషయాలు తేల్చాలని డిమాండ్ చేశారు. అందుకోసం జిల్లా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు.. కిడ్నీ దొంగలను ఆరుగురిని అరెస్టు చూపిన పోలీసులు ఎందుకు గ్లోబల్ ఆసుపత్రిని సీజ్ చేయలేదన్నారు. పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. కిడ్నీ ముఠా వల్ల లబ్ధి పొందిన వారి వివరాలను, విచారణ నివేదికను వెల్లడించకపోవడం విచారకరమని, ఇది లక్షల మందిని తొలసేస్తున్న ప్రశ్న అన్నారు. యమున అనే యువతి చనిపోతే మృతదేహాన్ని రెండురోజులు పాటు దాచేసి, గుట్టుచప్పుడు కాకుండా ఆమె స్వగ్రామానికి తరలించే ప్రయత్నంలో కిడ్నీ రాకెట్ ముఠా సభ్యుల మధ్య పంపకాల్లో వచ్చిన విభేదాల కారణంగా రాకెట్ వ్యవహారం బట్టబయలైందని గుర్తుచేశారు. కిడ్నీ రాకెట్‌లో కీలక పాత్ర ఉన్న గ్లోబల్ ఆసుపత్రి యాజమాన్యంలోని డాక్టర్ ఆంజనేయులు మినహా, అందులో పని చెస్తున్న వైద్య బృందం డాక్టర్ అవినాష్, డాక్టర్ శాశ్వతిపై ఎలాంటి కేసులు నమోదు చేయక పోవడంలోని ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కిడ్నీ రాకెట్‌లోని మూలాలను గుర్తించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని, బెంగుళూరు వైద్యుడు ఎవరనే విషయం ఇప్పటికీ తేల్చలేదని, కిడ్నీ రాకెట్‌లో అసలు సిసలైన దొంగల ముఠాను పట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పెద్దస్థాయిలో పైరవీలు జరుగుతున్న కారణంగా కేసు నీరుగార్చే ప్రయత్నాలున్నాయని, అందులో భాగంగానే గ్లోబల్ ఆసుపత్రి డాక్టర్లను కేసులో చేర్చలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జిల్లా జడ్జితో విచారణ జరిపించాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

గ్లోబల్ ఆస్పత్రి వద్ద మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కన్వీనర్

కిడ్నీ రాకెట్ నిందితులకు వైద్య పరీక్షలు

రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన అన్నమయ్య జిల్లా, మదనపల్లె గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా సాగిన కిడ్నీ రాకెట్ నిందితులను పోలీసులు వైద్య పరీక్షల నిమిత్తం ఆదివారం మధ్యాహ్నం మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. మదనపల్లి 2వ పట్టణ సిఐ రాజారెడ్డి తన సిబ్బందితో పటిష్ట బందోబస్తు మధ్య పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యుల వద్ద ఒక్కొక్కరికి వైద్య పరీక్షలు చేసి ఫిట్నెస్ సర్టిఫికెట్లను తీసుకున్నారు. అనంతరం వారిని స్థానికంగా ఉండే న్యాయమూర్తి వద్దకు తరలించి, జడ్జి ఎదుట హాజరు పరచారు. కిడ్నీ రాకెట్ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న డాక్టర్ ఆంజనేయులు, బాలరంగడు అలియాస్ బాలు, మెహరాజ్, పిల్లి పద్మ, కాకర్ల సత్య, సూరిబాబు ఉన్నారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, అధికారులు కట్టుబడి పని చేయాలని రాష్ట్ర రవాణా, క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం పట్టణంలోని క్యాంపు కార్యాల యంలో మంత్రి ప్రజల సమస్యలు, అభ్య ర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందు బాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిని పలువురిని కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు నాయకులు దుశాలవ, పుష్పగుచ్ఛమ్మలతో మంత్రిని సన్మానించారు.

'పది'లో వంద శాతం ఫలితాలు సాధిస్తాం

జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి నాగేంద్రరాజు

ముఖా ముఖి..

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలోని బిసి సంక్షేమ వసతి గృహాలు విద్యార్థులకు అందు బాటులో ఉంటూ పదో తరగతిలో వంద శాతం సాధించి, వారికి నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తాం అన్నమయ్య జిల్లా జిల్లాలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం బిసి సంక్షేమం కోసం పనిచేస్తుంది. బీసీ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు విద్యను, సంక్షేమ పథకాలు, మెనూ ప్రకారం పౌష్టికాహారం ఎలా అందించాలో అని బిసి సంక్షేమ శాఖ అధికారి అర్.నాగేంద్రరాజు ప్రజాశక్తికి ఇచ్చిన ముఖా ముఖిలో ఆయన వివరించారు.

జిల్లాలో బిసి సంక్షేమ వసతి గృహాలు, విద్యార్థులు వివరాలు తెలపండి?

జిల్లా వ్యాప్తంగా బిసి సంక్షేమ వసతి గృహాలు 45 ఉన్నాయి. ఇందులో మొత్తం 3,326 మంది విద్యార్థులు చదువు తున్నారు. ఇందులో ప్రీ మెట్రిక్ పాఠశాల వసతి గృహాలు 33, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలు 12 ఉన్నాయి. ప్రభుత్వ భవనాలు 28 అద్దె భవనాలలో 17 ఉన్నాయి. బాలురు ప్రభుత్వ భవనాలు 16, అద్దె భవనాలు 14, బాలికల ప్రభుత్వ భవనాలు 12 ,అద్దె భవనాలు 3 ఉన్నాయి. 1946 మంది బాలురు, 1380 మంది బాలికలు చదువుతున్నారు.

జిల్లాలో వార్డెన్లు, వంట మనుషులు ఎంతమంది ఉన్నారు? సిబ్బంది కొరత ఏమైనా ఉందా?

జిల్లా వ్యాప్తంగా బిసి వసతి సంక్షేమ అధికారులు 28 మంది రెగ్యులర్, 4వ తరగతి సిబ్బంది రెగ్యులర్, అవుట్ సోర్సింగ్ మొత్తం కలిపి 92 మంది పనిచేస్తున్నారు. ఇటీవల కాలంలో కొంతమంది సిబ్బంది పదవి విరమణ చేశారు. ప్రస్తుతం సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఉన్న సిబ్బందితో విధులు నిర్వహించుకుంటున్నాం.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఇతర కిట్లు పంపిణీ చేశారా ?

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ప్రస్తుతం వారు చదువుతున్న పాఠశాలలో పుస్తకాలను అందజేశారు. అందరికీ వంద శాతం పంపిణీ చేశారు.

విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం మెనూ తెలపండి ?

విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందజేస్తున్నాం. వారానికి ఐదుసార్లు కోడిగుడ్లు రెండుసార్లు చికెన్ ఇస్తున్నాం. ఎప్పటికప్పుడూ పరిశుభ్రమైన ఆహారాన్ని ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ రాత్రి పూట భోజనం ఇవ్వడం జరుగుతుంది.

విద్యార్థులకు కాస్మోటిక్ అందిస్తున్నారా?

విద్యార్థులకు జిఒఎంఎస్. నెం.9, 20-2-2023 ప్రకారం విద్యార్థులందరికీ కాస్మోటిక్ ఛార్జీలు ప్రతి నెలా అందజేస్తున్నాం. 3 నుంచి 6 తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు బాలురుకు రూ.125, బాలికలకు రూ. 130,7 నుంచి 10 వతరగతి చదువుతున్న విద్యార్థులకు బాలురకు రూ .150 , బాలికలకు రూ .200, ఇంటర్ నుంచి ఆపైన చదువుతున్న విద్యార్థులకు బాలురకు రూ . 200, బాలికలకు రూ.250 ప్రతినెలా తల్లిదండ్రుల అకౌంటులో జమ చేస్తున్నాం.

మౌలిక వసతీగృహాలకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

వసతి గృహాలు నిర్మాణం కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదన పాంపం. బడ్జెట్ మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం.

'పది'లో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఈ ఏడాదిలో జిల్లా వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులు 453 మంది విద్యార్థులున్నారు. పదవ తరగతి విద్యార్థులకు వసతి గృహలలో నైపుణ్యమైన ఉపాధ్యాయుచే ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం. విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించడం భోజనం సదు పాయాలు కల్పిస్తున్నాం. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ఏడాదిలో పదవ తరగతి విద్యార్థులకు 100 శాతం ఉత్తమ ఫలితాలు సాధించినందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

విద్యార్థులకు, తల్లిదండ్రులకు సలహాలు, సూచనలు ఏమైనా ఇవ్వాలనుకుంటున్నారా?

విద్యార్థులు క్రమం తప్పకుండా రోజూ పాఠశాలకు వెళ్లాలి. స్నానం చేసి పరిశుభ్రంగా ఉండాలి. విద్యార్థులు తల్లిదండ్రులు కూడా పిల్లలకు సెలవు రోజుల్లో ఇంటికి వచ్చినప్పుడు గమనించి, ఎలా చదువుతున్నారో తెలుసుకొని వారిని ప్రోత్సహించాలి. అలాగే వసతి గృహాలలో విద్యార్థులకు ఏమైనా సమస్యలుంటే తను హాస్టల్ తనిఖీకి వచ్చినప్పుడు తనకు విద్యార్థులు తెలియజేయాలి. పదో తరగతి విద్యార్థులు వంద శాతం పాస్ ఫలితాలు సాధిస్తాం.

పరిశ్రమలకు రాజంపేట అనుకూలం :'చమర్తి'

సమావేశంలో మాట్లాడుతున్న చమర్తి జగన్ మోహన్‌రాజు

ప్రజాశక్తి-రాజంపేట

రాజంపేట ప్రాంతం పారిశ్రామిక అవసరాలకు అనుకూలమైన ప్రాంతమని టిడిపి రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్‌రాజు అన్నారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రక వేదికగా విశాఖలో సిఎం సమ్మిట్ నిర్వహించడం జరిగిందన్నారు. సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల హబ్ గా మార్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమన్యాయం జరుగుతోందని తెలిపారు. మాజీ సిఎం వై.ఎస్.జగన్ ఐదేళ్ల విధ్వంసకర విధానంతో భయపడి రాష్ట్రం విడిచి వెళ్లిపోయిన పలు కంపెనీలు కూటమి ప్రభుత్వంలో అంచనాలకు మించి ముందుకొస్తున్నారని అన్నారు. మొత్తం 613 ఒప్పందాల ద్వారా రూ 13,25,716 కోట్ల పెట్టుబడులు రావడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రానికి వచ్చే కంపెనీల ద్వారా యువతకు 16,13,88 ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. రాయలసీమలోని రాజంపేట నియోజకవర్గాన్ని పారిశ్రామిక అభివృద్ధి కేంద్రంగా తీర్చి దిద్దుతామని, రాజంపేట నియోజకవర్గంలో అన్ని వసతులు అనుకూలంగా ఉన్నాయని, ఆ దిశగా ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని తెలిపారు. కార్యక్రమంలో రాజంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యంనాయుడు, రూరల్ అధ్యక్షుడు మేడికొండ రవినాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తుపాకుల అశోక్, ప్రధాన కార్యదర్శి సుబ్బరాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుడి బంధువులతో మాట్లాడుతున్న డిఎస్‌పి

బాధితులకు న్యాయం చేస్తాం : డిఎస్‌పి

ప్రజాశక్తి-కలికిరి

వినీత్‌కుమార్ హత్య కేసు బాధితులకు న్యాయం చేస్తామని డిఎస్‌పి కృష్ణమోహన్ హామీ ఇచ్చారు. ఆదివారం ఆయన కలికిరి పోలీస్ స్టేషన్‌కు విచ్చేసి వినీత్ కుమార్ హత్య కేసు గురించి సిఐ అనిల్ కుమార్‌తో చర్చించారు. కలికిరి ప్రభుత్వ ఆసుపత్రి లోని మార్చురీ లో వున్న మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహిస్తుండటంతో ఆయన సిఐతో పాటు అక్కడికి చేరుకొని పర్యవేక్షించారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డిఎస్‌పి వచ్చారని తెలియడంతో మృతిని బంధువులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని కేసు నమోదులో పలు అనుమానాలు ఉన్నాయని ఆయన దగ్గర ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ నిందితుల పైన హత్య కేసు నమోదు చేశామని, వారిని కఠినంగా శిక్షించి మీకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. డిఎస్‌పి ఇచ్చిన హామీతో వివాదం కాస్త సద్దుమణిగింది. అనంతరం పోస్టుమార్టం పూర్తి చేసి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కార్యక్రమంలో పీలేరు సిఐ యుగంధర్, ఎస్‌బి కానిస్టేబుల్ ముని, కలికిరి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వనభోజ కార్యక్రమంలో శ్రీనివాసరాజు

క్షత్రియ వనభోజనంలో 'యల్లటూరు'

ప్రజాశక్తి-రాజంపేట

హైదరాబాద్ నగరంలోని కైతలాపూర్ గ్రౌండ్ లో జరిగిన క్షత్రియ కార్తీక వనభోజన కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వనభోజన కార్యక్రమంలో యల్లటూరు శ్రీనివాసరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు వురు ప్రజా ప్రతినిధులు, వ్యాపారవేత్తలను ఆయన కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ కె.ఎస్ శ్రీనివాసరాజును నిర్వాహకులతో కలిసి యల్లటూరు పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

సమావేశంలో మాట్లాడుతున్న హబీబ్

డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-ములకలచెరువు

రాష్ట్ర ప్రభుత్వం డ్రైవర్ల కోసం సంక్షేమం బోర్డు ఏర్పాటు చేయాలి ఆర్‌సిఐ ఎంఎం యూనియన్ లీడర్ హబీబ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక మండల కేంద్రంలోని వ్యవసాయమార్కెట్ యార్డులో ములకలచెరువు డ్రైవర్ల అసోషియేషన్ యూనియన్‌తో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా హబీబ్ మాట్లాడుతూ డ్రైవర్ల కోసం ప్రత్యేక చట్టం తీసుకరావాలని కోరారు. డ్రైవర్ల సమస్యల పరిష్కారం చేయాలని, లేకుంటే ఉద్యమిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి, డేగాని హరి, శంకర, లక్ష్మీనారాయణ, నిసార్, రమణారెడ్డి, బయ్యన్న, నాగరాజు ఉన్నారు.

సివిల్స్‌కు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-రాయచోటి

సివిల్ సర్వీస్ పరీక్షలకు సనద్ధమవుతున్న బిసి, ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులకు ఏపి బిసి స్టడీ సర్కిల్ విజయవాడ వారి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిత అధికారి ఆర్. నాగేంద్ర రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 17 నుంచి 25వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు దారులకు ట్రైనింగ్ టెస్ట్ డిసెంబర్ 5వ తేదీన నిర్వహిస్తారన్నారు. ఈ టెస్ట్‌లో అర్హత పొందినవారికి డిసెంబర్ 10 నుంచి విజయవాడ నగరం, గొల్లపూడిలోని ఏ.పి బిసి స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ ఇస్తారన్నారు. సివిల్ సర్వీస్ పరీక్షలు రాయడానికి అర్హులైన వారు పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ సర్టిఫికెట్లు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు,బ్యాంక్ పాసు బుక్ నకళ్లు ఆధార్, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో రాయచోటిలో మైనారిటీ ఐటిఐ కాంప్లెక్స్ రాజంపేట రోడ్డులో గల జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిత అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.మరిన్ని వివరములకు 7989819470, 967669 8175 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా విజయ్‌కుమార్

ప్రజాశక్తి -రైల్వేకోడూరు

రైల్వే కోడూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా పెండ్యాల విజయ్ కుమార్ ఘన విజయం సాధించారు. కోడూరు ఆర్యవైశ్య సంఘంలో గత వంద సంవ త్సరాలు పైగా సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్ను కుంటూ వచ్చారు. ఈ ఏడాది యువకులలో పోటీ అధికంగా ఉండడంతో కేవలం ఇరువురు పోటీలో నిలబడ్డారు. పెండ్యాల విజయ్ కుమార్, కామిశెట్టి సత్యనారా యణ మధ్య ఎన్ని కలు ఆదివారం నిర్వహించారు. విజయ్ కుమార్ అత్యధిక మెజారి టీతో ఘన విజయం సాధించారు. విజయ్‌కుమార్ మూడు సంవత్సరాల పాటు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా కొనసాగున్నారు. ఈ సందర్భంగా విజయ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు విడుదల చేసిన మేనిఫెస్టోలో భాగంగా ఆర్యవైశ్య సంఘం అభివృద్ధితోపాటు నూతన ఆలయ నిర్మాణాన్ని తరగతిగతన పూర్తి చేసేందుకు తాను అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఈ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

డిజిటల్ అరెస్టుపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

అపరిచితుల వ్యక్తుల నుండి ఫోన్ కాల్ ద్వారా వస్తున్న డిజిటల్ అరెస్టులపై ప్రజలు అవ గాహన పెంచుకోవాలని సిఐ నర్సింహులు కోరారు. ఆదివారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఎస్‌పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు వేంపల్లె అర్బన్ పోలీసుస్టేషన్ ఆధ్వర్యంలో డిజిటల్ అరెస్టుపై అవ గాహన పెంచుకోవాలనే బ్యానర్లులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సిఐ నర్సింహులు మాట్లాడుతూ పోలీసులు వాట్సాప్ వీడియో కాల్ చేసి ఇంటరాగేష్ చేయరని తెలిపారు. అపరిచితుల వీడియో కాల్స్‌కు ప్రజలు స్పందించవద్దని తెలిపారు. అలాంటి నెంబర్లును వెంటనే పోలీసులకు ఇవ్వాలని కోరారు. సిబిఐ, ఎన్ఐఎ, ఈడి, పోలీసు పేర్లు చెబితే భయపడవద్దన్నారు. డిజిటల్ అరెస్టు చట్టంలోనే లేదన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ తిరుపాల్ నాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల వలయంలో ఉర్దూ ఉన్నత పాఠశాల

కలకడలోని ఉర్దూ ఉన్నతపాఠశాల

- కొద్దిపాటి వర్షానికి బురదగా మారుతున్న రహదారి
- ఆటపాటలకు నోచని విద్యార్థులు
- పట్టని ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రజాశక్తి- కలకడ

మండల కేంద్రంలోని ఉర్దూ ఉన్నత పాఠశాల సమస్యల వలయంలో కొట్టుమిట్టాడోంది. ఈ పాఠశాలలో సుమారు వందమందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాలకు వెళ్లేందుకు దారి సమస్యతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఇక్కడ ఉర్దూ ఉన్నత పాఠశాల మాత్రమే ఉండేదని ఆ ప్రాంతమంతా పాఠశాలకే అనుసంధానంగా ఉండేదని ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ తెలిపారు. తరువాత కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల పాఠశాల, ఆదర్శ పాఠశాలకు కొంత స్థలం ప్రభుత్వ కేటాయించిందన్నారు. ప్రస్తుతం ఉర్దూ పాఠశాలకు ఒకవైపు స్థలం కుదించకపోవడం మరోవైపు దారి సమస్య తలెత్తిందని ప్రధానోపాధ్యాయులు వివరించారు.ఈ పాఠశాలకు ఇరువైపులా కస్తూరిబాగాంధీ బాలికల గురుకుల పాఠశాల, మరోవైపు ఆదర్శ పాఠశాల ఉన్నాయన్నారు. ఉర్దూ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు గతంలో ఆదర్శపాఠశాల ప్రహరీ ఆనుకుని వెళ్లేవారన్నారు. ఆదర్శ పాఠశాలకు అనుసంధానంగా బాలికల గురుకులం భవనాన్ని నిర్మించడంతో ఉర్దూ పాఠశాలకు దారి సమస్య తలెత్తిందన్నారు. ఆదర్శ పాఠశాలకు అనుసంధానంగా బాలికల హాస్టల్ గదులు నిర్మించడం జరిగిందన్నారు. అక్కడ బాలికలు ఉన్నందున అటువైపు మగ పిల్లల పోవడానికి వీలు లేకపోవడంతో వారు దారిని మూసివేసినట్లు తెలిపారు. ఉర్దూ పాఠశాలకు ఇక దారి లేకపోవడంతో ఆదర్శ పాఠశాల స్కూల్ కమిటీ ఛైర్మన్ రమేష్ నాయుడు తన సొంత నిధులు ఉపయోగించి సుమారు నూరు ట్రాక్టర్ల మట్టిని తోలి కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలకు వెళ్లే దారికి అనుసంధానంగా మట్టి రోడ్డును ఏర్పాటు చేశారన్నారు. రెండు పాఠశాలలు ఏర్పాటు చేయ డంతో ఆట స్థలం కూడా లేకపోవడంతో విద్యార్థులు ఆట, పాటలకు కూడా దూరమయ్యారని తెలిపారు. ఉన్న స్థలాన్ని పోగొట్టుకోవడమే కాకుండా కనీస సౌకర్యాలు కూడా నోచు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతా ధికారులు స్పందించి ఉర్దూ పాఠశాలకు దారి సమస్యను పరిష్కరించి, పాఠశాలలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

సిసి రోడ్డు నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాం

ఉర్దూ జడ్‌పి హైస్కూల్‌కు దారి లేకపోవడం తన దృష్టికి హెచ్‌ఎం శ్రీధర్, ఉపాధ్యాయులు తీసుకవచ్చారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతిపాదనలు పంపించాం. వారి ఆదేశాల మేరకు సిసి రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. పి4 కు సైతం ప్రతిపాదనలు తయారు చేసి పంపిచాం. **-భానుప్రసాద్, ఎంపిడిఒ**

పాఠశాలకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన మట్టితో రోడ్డు

ముళ్ళపొదలతో నిండి ఉన్న పాఠశాల ఆట స్థలం

గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకుందాం

పుల్లంపేట : గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-పీలేరు

గ్రంథాలయాల ఏర్పాటుకు గ్రంథాలయ ఉద్యమకారులు చూపిన కృషి మరువలేనిదని ఆంగ్లోపాధ్యాయులు పి. ప్యారూఖాన్ తెలిపారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పీలేరు శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమకారులు ఎస్ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకట రమణయ్యల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించి వారి చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమా నికి గ్రంథాలయాల సేవలు ఎంతో ఉపయోగపడ్డాయని గుర్తు చేశారు. గ్రంథాలయ ఉద్యమకారులు ఎస్ఆర్ రంగనాథం, పాటూరు నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య, మాడపాటి హనుమంతరావు గ్రంథాల యాల అభివృద్ధికి వారు ఆడించిన సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రతి విద్యార్థీ గ్రంథాలయానికి వచ్చే పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలని చెప్పారు. గ్రంథాలయాధికారి అమరనాథ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో గ్రంథాలయ ఉద్యమకారులు చేసిన సేవలు భారతీయులందరిలోనూ చైతన్యాన్ని నింపిందని గుర్తు చేశారు. **కలికిరి :**గ్రంథాలయాల అభివృద్ధిలో ఎస్సార్ రంగనాథన్ కృషి అభినందనీయమని గ్రంథాలయ శాఖ అధికారి విజయకుమార్ అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేసిన ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రంగనాథన్ గ్రంథాలయాల అభివృద్ధికి ఫైవ్ లాస్ ను ప్రవేశ పెట్టడం ద్వారా గ్రంథాలయాలలో నూతన అధ్యాయం ప్రారంభమైందని చెప్పారు. గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేసిన ప్రముఖులు పాతులూరి నాగభూషణం, ఐఎన్‌జి వెంకటరమణయ్య గ్రంథాలయ ఉద్యమంలో వారి పాత్రను గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమానికి విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు. **కలకడ:**గ్రంథాలయ రూపకర్తలు పునాది నాయకులకు నివాళులు అర్పించినట్లు కలకడ శాఖ గ్రంథాల అధికారి అమరనాథ పేర్కొన్నారు. మండల కేంద్రమైన కలకడ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ రూపకల్పన కోసం ఉద్యమాలు నిర్వహించిన నాయ కులైన అయ్యం కి వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాథన్, గాడి చర్ల హరిసర్వోత్తమరావు, తదితర నాయకుల చిత్రపటా లకు పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు. **మదనపల్లెఅర్బన్**: గ్రంథా లయ ఉద్యమ కారులను స్మరించు కుందామని మదనపల్లె ప్రధాన శాఖ గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంతకుమారి పేర్కొన్నారు.గ్రంథాలయాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన అయ్యంకి వెంకటర మణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఉపాధ్యాయులు కరుణాకర్, కల్నల్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పంచే చక్కని వేదికలన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులకు అవసరమైన అనేక పుస్తకాలు ఇక్కడ అందుబాటులో ఉన్నా యన్నారు. ప్రస్తుతం విద్యార్థులు, యువత మొబైల్ ఫోన్లు, టీవీలపై మక్కువ పెంచుకొని పుస్తక పఠనాన్ని విస్మరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా గ్రంథాలయాల ఆవశ్యకతను తెలుసుకొని పుస్తక పఠనాన్ని అలవాటుగా మార్చుకుని ఉజ్వల భవి ష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రేరణాత్మక ఉపన్యాసకుడు రామ్మూర్తి, మర సం ప్రతినిధి యుగంధర్‌ఆచారి, జ్ఞానోదయ పాఠశాల ఉపాధ్యాయుడు శివప్ప, విద్యార్థులు పాల్గొన్నారు. **రాజంపేట** :కడప రోడ్డులోని గ్రంథాలయంలో గ్రంథాలయ పితామహుడు, ఉద్యమకారులు ఎస్.ఆర్ రంగనాథ్, పాటూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఇఒ రఘునాథరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో అమూల్యమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, పుస్త కాలు చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గ్రంథాలయ అధికారి రవిశంకర్‌రాజు మాట్లా డుతూ వారోత్సవాలు ముగింపు సందర్భంగా 20న విద్యార్థులకు బహుమతుల ప్రధాన ఉంటుందని తెలి పారు. కార్యక్రమంలో పాఠకులు శివారెడ్డి, గురునాథ్, నరసింహులు, హరి, విద్యార్థులు పాల్గొన్నారు. **పుల్లంపేట :** పుల్లంపేట శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ ఉద్యమకారులు అయిన గాడి చర్ల హరి సర్వోత్తమ రావు అయ్యంకి, వెంకటరమణయ్య, డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం పటమలకు పూలమాలవేసి నివాళులంచారు. కార్యక్రమంలో రిటైర్డ్ గ్రంథాలయ అధికారి సుబ్బరాజు, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పార్టీ అండగా నిలిచే వైసిపి కార్యకర్తలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని పెద్దతిప్పసముద్రం మండలంలో పలు శుభకార్యాలక హాజరయ్యారు. పిటిఎం వెళ్లే క్రమంలో ఎమ్మెల్యేని బి.కొత్తకోట వైసిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైసిపి నాయకుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు .కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు ఎప్పటికప్పుడు వివరించాలని సూచించారు. నాయకులు కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. నమ్ముకున్న కార్యకర్తల కోసం ఎంత దూరమైనా వెళ్తానని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైసిపి టౌన్ కన్వీనర్ సిఆర్ చిన్నికృష్ణ ,ప్రభుత్వ ఆసుపత్రి మాజీ డైరెక్టర్ కంచి కళ్యాణ్‌కుమార్‌రెడ్డి, మాజీ సచివాలయ కన్వీనర్లు జి.చాంద్ బాషా, జీవి రామకృష్ణ, నక్క సంతోష్ పాల్గొన్నారు.

కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న శ్రీనివాసులు, హరినాథ్‌శర్మ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విద్యార్థులు చిన్నతనం నుంచే క్రీడల్లో రాణించాలని సిపిఎం జిల్లా కన్వీనర్ పి. శ్రీనివాసులు, కోశాధికారి హరినాథ్‌శర్మ తెలిపారు. ఆదివారం స్థానిక విజయనగర్ కాలనీలో అఖిల భారత మహిళా సంఘం ఆధ్వర్యంలో అంగన్వాడీ విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించారు. నవంబర్ 14న బాలల దినోత్సవం సందర్భంగా ఐద్వా కన్వీనర్ భాగ్యమ్మ స్థానిక అంగన్వాడి పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీ లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సంద ర్భంగా శ్రీనివాసులు, హరిశర్మ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని తద్వారా శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం పెరుగుతాయన్నారు. ఎంతో చురుగ్గా ఉంటూ చదువులో రాణిస్తారని తెలిపారు. చిన్నప్పటి నుంచి క్రమశిక్షణతో మెలగాలని, అంకితభావంతో చదువు కోవాలని, సమాజ సేవచేస్తూ, సమాజం పట్ల అవగాహన కలిగి ఉండా లని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వింటూ, ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ తల్లిదండ్రులకు విధేయతగా ఉంటూ ముందుకు సాగాలని, తోటి పిల్లల పట్ల స్నేహభావంతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో ఐద్వా సభ్యులు ప్రసన్నకుమారి, అంజలి, సమియాపాల్గొన్నారు.

ఘనంగా ద్వితీయ భద్రత వారోత్సవాలు

ప్రజాశక్తి - వేముల : మండల పరిధిలోని యుసిఐఎల్ (యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) తుమ్మలపల్లె మైన్స్‌లో ద్వితీయ వార్షిక భద్రత వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గనుల భద్రత పర్యవేక్షణ అధికారి డీ.కిషోర్‌కుమార్, యుసిఐఎల్ టెక్నికల్ డైరెక్టర్ మనోజ్‌కుమార్, ఎస్ఎమ్ఎస్ఐఎల్ డైరెక్టర్ కె.ఆర్.రావు, యుసిఐఎల్ ఐఎస్ఓ హెడ్ డాక్టర్ కేకే రావు, మిల్ జీఎం సుమన్ సర్కార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సేఫ్టీ పతాకావిష్కరణ, భద్రతా ప్రతిజ్ఞ, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారం భమించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ గనుల్లో ఖనిజం కంటే సురక్షితంగా బయటికి వచ్చే కార్మికుడే అసలు సంపద అన్నారు. భద్రత ప్రాముఖ్యతను వివరించారు. సేఫ్టీ మోడల్స్, భద్రతా నాటికలు, సేఫ్టీ పాటలు, ఫస్ట్‌ఎయిడ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. పనిలో భద్రత పాటిస్తున్న యూనిట్లకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమాన్ని మైన్స్ ఏజెంట్ కిషోర్‌కుమార్ భగత్, మైన్స్ మేనేజర్ బాధవత్ శ్రీను, సేఫ్టీ ఆఫీసర్ మోహన్‌రెడ్డి పర్యవేక్షించారు. కార్యక్రమంలో యుసిఐఎల్ భూ సేకరణ అధికారి సిఎస్ఆర్ ఇంచార్జ్ డాక్టర్ బి నవీన్ కుమార్ రెడ్డి, బిసిపికే నాయక్, కోటేశ్వరరావు, విజయ్‌కుమార్, గౌతమ్ కొల్లూరు, ఎస్ఎమ్ఎస్ జీఎం జి.ఎస్.రావు, యుసిఐఎల్, ఎస్ఎమ్ఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. నేషనల్ సర్వీస్ స్కీమ్‌లో భాగంగా ఈనెల 12వ తేదీ నుంచి ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులచే ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చౌటుపల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని గ్రామంలోని పరిసరాలను శుభ్రతపై గ్రామంలో ఇంటింటికి వెళ్లి వివరించారు. ఆదివారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ముగింపులు భాగంగా మాదక ద్రవ్యాలు, బాల్య వివాహాలపై అన్న విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం విద్యార్థులు పాల్గొన్నారు

సర్వేయర్ నూతన కార్యవర్గ సభ్యులు

ఎస్ఇఎ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-మదనపల్లె

మదనపల్లె డివిజన్ యూనిట్ సర్వేయర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించగా, కొత్తగా ఎన్నికైన పదవీదారుల జాబితాను ఎన్నికల అధికారి పి. రెడ్డెప్ప ప్రకటించారు. ఆదివారం జరిగిన ఈ ఎన్నికల్లో ఎగ్రీవంగా ఎంపికయ్యారు. అధ్యక్షుడిగా వై. సురేశ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా ఎ. ముబారక్,కార్యదర్శిగా కె.రవిచంద్ర, జాయింట్ సెక్రటరీగా బి. ఉమామహేశ్వరనాయక్, ఖజాంచీగా వై.శేషు కుమార్ ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బి.వి.సుబ్రహ్మణ్యం,ఎస్. హసీన్ తజ్, ఎస్. మహమ్మద్ రఫీ, పి.నాగరాజ, పి.రెడ్డెప్ప, డి.పూర్ణ చంద్ర ఎన్నికయ్యారు.

ఝరికోన కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-రాయచోటి

నియోజక వర్గంలోని సంబేపల్లె మండలం,కలకడ మండలాల సరిహద్దులో బహుదా దానిపైన ఝరికోన ప్రాజెక్టు(బహుదా జలాశయం)నుంచి సుండుపల్లె మండలంలో నిర్దేశించిన ఆయకట్టు భూములకు సాగునీరు అందించేందుకు కాలువలు నిర్మాణానికి నిధులు ప్రభుత్వం వెంటనే మంజూరు చేసి, పనులు పూర్తి చేయాలని సుండుపల్లి బహుదా జల సంరక్షణ, జలసాధన సమితి కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి ఒక పత్రిక ప్రకటన లో పేర్కొన్నారు. 2005 సంవత్సరంలో 46.63 కోట్ల రూపాయల అంచనాలతో పరిపాలన అనుమతులు నిధులు మంజూరు చేయడం జరిగిందని,2006 సంవత్సరంలో ప్రాజెక్టు కట్టి,మొరవ పనులు 2009 సంవత్సరం నాటికి పూర్తి చేయడం జరిగిందనీ తెలిపారు.అప్పటి నుండి ఇప్పటి వరకు అనేక సార్లు ప్రాజెక్టు నిండి మొరవ పారిందని తెలిపారు.సాగునీటి కాలువలు పనులు నిధులు మంజూరు చేయకుండా పోవడంతో నేటికీ మొదలెట్టకుండా రెండు దశాబ్దాలుగా రాజకీయ నిర్లక్ష్యానికి గురైందని, ఇప్పటికైనాముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవతో నిధులు కేటాయించి, పనులు పూర్తి చేసి ముగింపు పలకాలని కోరారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

ఎపి ఎన్‌జిఒ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

ప్రజాశక్తి-మదనపల్లె

ఎపి ఎన్‌జిఒ మదనపల్లి తాలూకా యూనిట్ ఎన్నికలు శాంతియుతంగా, ఏకగ్రీవంగా పూర్త య్యాయి. ఎన్నికల అధికారిగా పి.ఓబులేసు, సహాయ ఎన్నికల అధికారి వర్మ పర్యవేక్షణలో, జిల్లా కన్వీనర్ శ్రీనివాసన్ పరిశీలకులుగా వ్యవహరించిన ఈ ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. మదనపల్లి యూనిట్ అధ్యక్షుడిగా సి. రెడ్డిశేఖర్, కార్యదర్శిగా యం.శివప్రసాద్ ఎన్నుకోబడ్డారు. మొత్తం 17మంది సభ్యులతో కూడిన నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించింది. సహాధ్యక్షులుగా బి.ఎం. భాస్కర్,ఉపాధ్యక్షులుగా కె.అదివెంకటేశ్వర్లు, బి.ఎస్. శశిశేఖర్, ఎం. వెంకటరమణ, ఎన్ఎం. విజయ్‌కుమార్ రెడ్డి, పి.నాగజ్యోతి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా డి.హరికుమార్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా వి.సోమశేఖరయ్య, ఇ.రెడ్డెప్ప, హెచ్.హేమాపతిరెడ్డి, వి.శివకిషోర్,కె. కిరణకుమారి, కోశాధికారిగా ఎస్. షైపుల్లా,సభ్యులు గాఎం. రవి నాయక్ కె.మహేష్‌కుమార్ లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కడప జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్‌యాదవ్, కార్యదర్శి నిత్యపూజయ్య, అన్నమయ్య జిల్లా ఛైర్మన్ ఎం.వేణుగోపాలరెడ్డి, కన్వీనర్ శ్రీనివాసన్ ఉద్యోగులు, పెన్షనర్లు, సంఘ నాయకులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, జిల్లా జాయింట్ సెక్రటరీ పద్మనాభరావు, బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు జయచంద్ర, రాయచోటికి చెందిన నాయకులు మహాదేవ్, దేవేంద్ర, శివారెడ్డి, హరి, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

'ఆదిత్య'లో ఆన్‌లైన్ ఎఫ్‌డిపి పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-మదనపల్లె

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ రామలింగారెడ్డి

స్థానిక ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో డిజైన్ అండ్ సింథసిస్ ఆఫ్ క్వాంటం మెటీరియల్స్ ఫర్ ఎనర్జీ అండ్ యన్విరాన్ మెంట్ అప్లికేషన్స్ అనే ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం పోస్టర్లను ఆదివారం ఆవిష్కరణ చేసినట్లు డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమన్ని నెల 17 నుంచి 22 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్వాంటమ్ మెటీరియల్స్ రూప కల్పన, తయారీ (సింథసిస్), వాటి ఎనర్జీ, పర్యావరణ అనువర్తనాలపై దేశ, విదేశ నిపు ణులు ఆరు రోజుల పాటు ప్రత్యేక ఉపన్యాసాలు ఆన్‌లైన్ వేదిక ద్వారా అందిం చనున్నారు. ఈ యఫ్‌డిపి దేశ వ్యాప్తంగా ఉన్న ఐఐటిలు నయన్ ఐటిలు, ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, పరిశోధనా సంస్థలతో పాటు విదేశీ నిపుణుల నుంచి మంచి స్పందన లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే మొత్తం 400 మంది పాల్గొనడానికి రిజిస్ట్రేషన్ పూర్తయ్యిందన్నారు. ప్రొఫెసర్లు, పరిశ్రమ నిపు ణులు, పీజీ విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లు అధిక సంఖ్యలో పాల్గొనడం ప్రత్యేకతగా నిలిచిందన్నారు. హెచ్ఎస్ విభాగం నిర్వహిస్తున్న ఎఫ్‌డిపి పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడంలో తాజా సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహన పెంచడంలో పాల్గొనేవారికి ఉపయోగకరంగా ఉండనుందని కళాశాల ప్రతినిధులు పేర్కొ న్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాయుడు, డీన్లు డాక్టర్ వి.వి.ఎన్. భా స్కర్, డాక్టర్ మునిరత్నం,యఫ్‌డిపి కో-ఆర్డినేటర్ టి.అమర్నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.